రెచ్చిపోతున్న ఆకతాయిలు



వైర్లు కట్ కట్ అయిన సీసీ కెమెరా

- ఐటీ సెజ్ కూడలిలో నిత్యం దొంగతనాలు
- పాన్ షాపుల్లో చోరీలు
- చిల్లర దొంగ తనాలతో బేజారు
- చీకటి పడితే మందుబాబుల చిందులు



మధురవాడ ఐటీ సెజ్ కూడలి



మధురవాడ: శివారు ప్రాంతాలపై పోలీసులు గస్తీ తక్కువగా ఉండడంతో చీకటి పడితే చాలు మందు బాబులు, చిల్లర దొంగలు చెలరేగిపోతున్నారు. పొట్ట కూటికోసం చిల్లర వ్యాపారం సాగించుకునే పేదల బడ్డీలను సైతం దోచుకుంటున్నారు. అంత టితో ఆగడం లేదు. వాహదారులపై దాడులకూ పాల్పడుతున్నారు. అధికారులు పట్టించుకోపోవడం తో మధురవాడ శివారు ప్రాంతంలో అల్లరిమూకలు రెచ్చిపోతున్నారు. ఐటీ సెజ్‌తో పాటు గ్రేహౌండ్స్, వుడా హరిత, మిథిలాపురి వుడా కాలనీ, మానం ఆం జనేయులు కాలనీ మీదుగా మధురవాడ తదితర ముఖ్యమైన ప్రాంతాలకు జన రద్దీ ఎక్కువగా ఉం టుంది. ఇక్కడ రక్షణ కోసం ఏర్పాటు చేసిన కొన్ని సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. ఒక వైపు విద్యుత్ స్తంభాలు ఉన్నా చాలా వాటికి లైట్లు లేవు, మరో వైపు ఉన్న లైట్లు వెలగవు. దీంతో అంధకారం ఆవ రించి ఉంటుంది.

నెలలో మూడు షాపుల్లో దొంగతనాలు: ఇక్కడ కొందరు పేదలు, నిరుద్యోగులు పొట్ట కూటి కోసం రోడ్డు పక్క బడ్డీలు పెట్టుకుని బతుకు బండి ఈడుస్తున్నారు. వీరు విక్రయానికి తెచ్చుకుని సామ గ్రిని తరచూ దొంగల పాలవుతున్నాయి. రాత్రి 10గంటలు దాటితే చాలు ఆకతాయిలు, అల్లరి మూకలు, మందు బాబులు తిష్టవేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఐటీ సెజ్ నుంచి విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ఇతర సిబ్బం ది మీద వీరు దౌర్జన్యాలు చేస్తున్నారు.

రెండు సార్లు చోరీ



రోడ్డు పక్కన వ్యాపారాలు చేసు కుంటున్నాం. మా షాపుల్లో తరచూ దొంగతనాలు జరుగుతు న్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేశాం. గత నవంబర్‌లో రెండు సార్లు నా షాపులో దొంగలు పడ్డారు. ఇటీవల మరోసారి షాపులో దొంగలు పడ్డారు. రూ.12వేలు విలువ చేసే వస్తువులను దోచుకుపోయారు.

– పి. వెంకట ప్రసాద్, వ్యాపారి, మానం ఆంజనేయులు కాలనీ

రక్షణ పెంచాలి



ప్రతిష్టాత్మకమైన ఐటీ సెజ్ కూడ లిలో దొంగతనాలతో భయాందోళ నకర ఏర్పడింది. గత దసరా ముం దు నా దుకాణంలో రూ. 50వేలు విలువైన వస్తువులు పోయాయి. పోలీసులకు ఫిర్యాదు చేశా. దొంగలను పట్టుకునే దాఖలాలు లేవు. ఈ ప్రాంతానికి మరింత రక్షణ కలి ్పంచాలి.

–డి.కన్నం నాయుడు, పాన్ షాపు యజమాని, ఐటీ సెజ్ జంక్షన్, మధురవాడ

శివాలయాల్లో ప్రదోషకాల పూజలు



భక్తులు అభిషేకించిన బియ్యంతో మహా కామేశ్వర స్వామి



భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

మధురవాడ : మహా శివరాత్రి దీక్ష విరమణ అనం తరం మధురవాడ మిథిలాపురి వుడా కాలనీలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానం, సిద్ధేశ్వర స్వామి ఆలయం, మానం ఆంజనేయులు నగర్‌లోని లలితా త్రిపుర సుందరీ సమేత మహా కామేశ్వర స్వామి దేవాలయాల్లో ఆదివారం పూజలు నిర్వహించారు. ప్రదోష కాలంలో మహాకామేశ్వర స్వామికి భక్తులు స్వహస్తాలతో బియ్యంతో అభిషేకం నిర్వహించారు. సముద్ర స్నానాలకు వెళ్లి, వస్తున్న భక్తులకు ఐటీ జం క్షన్‌లో పులిహోర పంపిణీ చేశారు. లలితా త్రిపుర సుందరీ సమేత మహా కామేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ధర్మకర్త బొడ్డేపల్లి సురేష్, కార్యవర్గ సభ్యుడు డి. ప్రతాపరాజు, కేవీ రావు, కె. సోమేశ్వరరావు, విజ య్‌కుమార్, జే. సోమేశ్వరరావు ప్రారంభించారు.

మల్లెపూతకు మంచు దెబ్బ



కాగితాలపేటలోని పూతరాని మల్లెతోట

తగరపువలస: వేసవి కాలంలో గుభాలిం చాల్సిన మల్లెతోటలు మంచు కారణంగా ముడుచుకుపోతున్నాయి. మల్లెల సీజ న్‌ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే భీమిలి డివిజన్‌లోని పూలరైతులు తోటలను సిద్ధం చేశారు. కొమ్మలు కత్తిరించి నీటిపా రుదలకు కాలువలు, మడులు తయారు చేసుకున్నారు. రసాయన మందులు కూడా వారంరోజుల వ్యవధిలో పలుమార్లు పిచికారి చేశారు. సంక్రాంతి తరువాత ప్రారంభమయ్యే ఈ పూత దిగుబడి ఎడతె రిపి లేని మంచు కారణంగా తక్కువగా ఉంటుంది. మాఘమాసంలో జరిగే వివాహాలు, శివరాత్రి, శ్రీరా మనవమి, ఈ రెండు పండగల మధ్య వచ్చే గృహ ప్రవేశాలతో మల్లెలకు మంచి గిరాకీ ఉంటుంది. కిలో మల్లెలు రూ.2వేల వరకు పలుకుతుంది. ఏప్రిల్ నాటికి పూలదిగుబడి పెరిగి మళ్లీ ధరలు అం దుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం మజ్జిపేట, తాటి తూరు, మజ్జివలస, దాకమర్రి, కోరాడ, బి.తాళ్ల వలస పంచాయతీలతో పాటు ఆనందపురంలో రైతులు చిన్న కమతాలలో వీటిని సాగు చేస్తున్నారు. మంచు తగ్గితే మల్లెల దిగుబడి పెరుగుతుందని రైతులు ఎదురు చూస్తున్నారు.

క్లుప్తంగా


వైభవంగా స్నపన తిరుమంజనం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కొమ్మాది : రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆల యంలో ఆదివారం శ్రీవారి శ్రవణ నక్షత్రం సం దర్భంగా స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవారి ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి టీటీడీ అర్చ కులు ఆధ్వర్యంలో పలు అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

ఘనంగా వారాంతపు పూజలు



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది : సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం వారాంతపు పూజలు వైభవంగా జరి గాయి. ఇందులో భాగంగా శ్రీ రాధాదామోద రరులను ప్రత్యేకంగా అలంకరించిన అనం తరం పూజలు నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ కీర్తనలు, అభిషేకాలు, పుష్పాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగారు వస్తువుల అపహరణపై ఫిర్యాదు

పద్మనాభం: మండలంలోని గంధవరం గ్రామా నికి చెందిన కోన లీలావతి బ్యాగులోని చంద్ర హారం, రెండు వెండి పట్టీలు ఉన్న బాక్సు అపహరణపై కేసు నమోదు చేసినట్టు క్రైం ఏఎస్‌ఐ జి.వి.ఎస్.శర్మ తెలిపారు. గంధవరం గ్రామానికి చెందిన కోన లీలావతి ఈ నెల 11వ తేదీన విజయనగరం జిల్లా ఎల్.కోట మం డలం గుల్లాం గ్రామంలో జరిగే ఫంక్షన్‌కు వెళ్లిం ది. తిరిగి పలు ఆటోలు ఎక్కి సాయంత్రం 6.30 గంటలకు గంధవరం గ్రామం చేరుకుం ది. గంధవరం వచ్చి చూసుకునే సరికి బ్యాగులోని బంగారు చంద్రహారం, రెండు వెం డీ పట్టీలు ఉన్న బాక్సు కనిపించలేదు. వీటి విలువ సుమారు రూ.1,02,000 ఉంటుంది. దీనిపై కోన లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ తెలిపారు.

ఐదుగురిపై కేసు

పద్మనాభం: మండలంలోని బాందేవుపురంలో జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన ఐదు గురిపై కేసు నమోదు చేసినట్టు సీఐ సన్యాసినా యుడు తెలిపారు. బాందేవుపురం గ్రామానికి చెందిన సాగి అప్పలరాజు ఈ నెల 17వ తేదీ సాయంత్రం తన మామిడి తోటలో నుంచి మోటార్ బైక్‌పై వెళుతూ పశువులు తోలుకొస్తు న్నాడు. రోడ్డు మీదకు వచ్చే సరికి ఇదే గ్రామా నికి చెందిన దెందేటి మంగ, దెందేటి బత్తమ్మ, శ్యామ్ కుమార్‌లు కలిసి సాగి అప్పలరాజును బైక్ మీద నుంచి కింద పడేసి దాడి చేశారు. దీనిపై అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. దెందేటి మంగ, తన అత్త బత్తమ్మతో కలిసి అప్పలరాజు మామిడితో టలో ఈ నెల 17న కంపలు ఏరుకుని వస్తు న్నారు. అప్పలరాజు వీరిని అడ్డగించి తన అనుమతి లేకుండా కంపలు ఎలా తీసుకువెళ తారని కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డాడు. ఇంతలో అప్పలరాజు తమ్ముడు సాగి కృష్ణ మూర్తిరాజు వచ్చి బత్తమ్మను కులం పేరుతో దూషించాడు. దీనిపై మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పలరాజు, కృష్ణమూ ర్తిరాజులపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

పద్మనాభంలో అన్నదానం



పద్మనాభం శివాలయం వద్ద అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం: శివరాత్రి సందర్భంగా పద్మ నాభం నారాయణేశ్వర ఆలయం వద్ద ఆదివారం మూడు వేల మందికి అన్న దానం చేశారు. ఈ అన్నదానాన్ని ఎంపీపీ కంటుబోతు రాంబాబు ప్రారంభించారు. పద్మనాభంతో పాటు ఇసకలపాలెం, అర్చకునిపాలెం, కృష్ణాపురం గ్రామాలకు చెందిన వారు ఈ అన్న ప్రసాదాన్ని స్వీక రించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మొకర అప్పలనా యుడు, తాలాడ పద్మనాభం, తాలాడ పైడిరాజు, టీడీపీ నాయకుడు కంటుబోతు ఎర్నాయుడు పాల్గొన్నారు.

సముద్ర స్నానాలకు పోటెత్తిన జనం



సాగర్‌నగర్‌లో స్నానాలు చేస్తున్న భక్త జనం



తీరంలో స్నానాలు చేస్తున్న జనం

భీమునిపట్నం : భీమిలి తీరంలో సముద్ర స్నానాలు చేయడానికి జనం ఆదివారం భారీగా తరలివ చ్చారు. శివారాత్రి రోజున జాగరం ఉండే భక్తులు మరుసటి రోజు సముద్ర స్నానానికి వస్తారు. ఈసారి కూడా భీమిలి నియోజకవర్గంతో పాటు విశాఖ, విజయనగం ప్రాంతాల నుంచి కూడా ఉదయం నాలుగు గంటల నుంచే జనం రావడం మొదలు పెట్టారు. మహిళలు దుస్తులు మార్చుకోవ డానికి ఇసుకలో టెంట్‌లను ఏర్పాటు చేశారు. తీరం లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశారు. పలువురు దాతలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు భక్తు లకు ప్రసాదం పంపిణీ చేశారు. తీరంలో బ్రహ్మ కుమారి ఈశ్వరీ సంఘం ఏర్పాటు చేసిన శివలింగం అందరినీ ఆకట్టుకుంది.

తీరంలో శివనామస్మరణ

కొమ్మాది : భీమిలి బీచ్‌రోడ్డు మంగమారిపేట, రుషి కొండ, సాగర్‌నగర్ బీచ్‌లలో ఆదివారం శివనామస్మ రణతో సాగరతీరం ఘోషించింది. మహాశివరాత్రి పురస్కరించుకుని శనివారం జాగరం చేసిన భక్తులు ఆదివారం ఉదయం నుంచి బీచ్‌లలో స్నానాలు చేసేందుకు వేల సంఖ్యలో చేరుకున్నారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివుని ధ్యానిస్తూ సముద్ర స్నానాలు ఆచరించిన అనంతరం శివాల యాల్లో పూజలు నిర్వహించారు. ఇక్కడికి వచ్చిన వేలాది మంది భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు, లైఫ్‌గార్డ్స్, జీవీఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

ప్రసాదాల పంపిణీ

సముద్రంలో స్నానాలు చేసి, పూజలు చేసి వచ్చిన భక్తులకు జీవీఎంసీ 4వ వార్డు మంగమారిపేటలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ప్రసాదాలు అం దజేశారు. 8వ వార్డు సాగర్‌నగర్, రుషికొండ బీచ్ లలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, ఇతర స్వచ్ఛంధ సంస్థలు ప్రసాదాలను అందజేశారు.



బ్రహ్మకుమారీస్ ఏర్పాటు చేసిన శివలింగం



రుషికొండ బీచ్‌లో స్నానాలు చేస్తున్న భక్త జనం

రంగస్థల నటుడు బాలుకు అవార్డు



అవార్డు అందజేస్తున్న కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి ఆనంద్ సింగ్

పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామానికి చెం దిన రంగస్థల నటుడు సామవేదం బాల సుబ్రహ్మ ణ్యం (బాలు)కు జాతీయ స్థాయి శ్రీ కృష్ణదేవరా యులు అవార్డు అందుకున్నారు. ఫ్రెడ్ ఇండియా కల్చరల్, సిటిజన్ ఫోరం నిర్వహణలో కర్ణాటక జిల్లా హంపిలోని బలిజ భవన్‌లో ఫంక్షన్ హాల్లో కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి ఆనంద్ సింగ్, శ్రీ కృష్ణ దేయరాయులు వంశీయులు లలితా రాణి, రంగ దేయరాయలు శనివారం రాత్రి అవార్డును బాల సుబ్రహ్మణ్యంకు అందజేశారు. అవార్డును ఫ్రెడ్ ఇం డియా కల్చరల్, సిటిజన్ ఫోరం సీఈవో కోలా వెం కటేశ్వరరావు అందజేసి ఘనంగా సత్కరించారు.

రహదారి సమస్య పరిష్కారం

మధురవాడ: గడప గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమంలో నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువ చ్చిన సమస్యలు పరిష్కారానికి అధికార యంత్రాం గం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేకుండా ఇబ్బంది పడుతున్న 52వ వార్డు సచివాలయం పరిధిలోని బింద్రానగ ర్‌లో రోడ్డు నిర్మించారు. రూ.20 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం చేయగా ఇది ఇటీవల అందుబా టులోకి వచ్చింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆటో డ్రైవర్‌పై కేసు

పద్మనాభం: మండలంలోని మద్దిలో వృద్ధురాలిను ఢీకొట్టిన ఆటోపై కేసు నమోదు చేసినట్టు సీఐ సన్యాసినాయుడు తెలిపారు. మద్ది గ్రామానికి చెం దిన పందిరి కామమ్మ శనివారం పద్మనాభం శివాల యాన్ని దర్శించుకోడానికి వచ్చింది. తిరిగి కాలినడ కన మద్ది వెళుతుండగా పెట్రోల్ బంక్‌కు సమీపం లో చంద్రరావు వెల్డింగ్ షాపు వద్ద ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో కామమ్మకు తలపై బలమైన గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

గీతం నర్సింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ద్వారా బీఎస్సీ నర్సింగ్ కోర్సులు అభ్యసిస్తున్న 48 మంది విద్యార్థులకు పలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగాలు లభించి నట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీ కిరణ్ సోమయాజులు తెలిపారు. కాంటినెంటల్, మెడికవర్, ఇండస్ ఆస్పత్రుల్లో ప్రాంగణ నియా మకాలను నిర్వహించాయని ఆయన వెల్లడిం చారు.

స్వాతిముత్యం సినిమా ఎన్నటికీ ఆణిముత్యమే..



మాట్లాడుతున్న సినిమాటోగ్రాఫర్ ఎం.వి.రఘు

ఏయూక్యాంపస్: తెలుగు సినీ చరిత్రలో స్వాతిముత్యం సినిమా ఒక ఆణిముత్యంగా నిలిచిపోతుందని సినిమాటోగ్రాఫర్ ఎం.వి. రఘు అన్నారు. స్వాతిముత్యం విడుదలై 37 ఏళ్లు పూర్తి చేసు కున్న సందర్భంగా ఆ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన రఘుతో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏయూ హిందీ భవన్‌లో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ముందుగా సినీ నటుడు తారకరత్న మరణానికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఎం.వి.రఘు మాట్లాడుతూ చిత్ర నిర్మాణంలో దర్శ కేంద్రుడు కె.విశ్వనాథ్‌తో పనిచేసిన సందర్భం, సంఘటనలను వివరించారు. విశ్వనాథ్ దర్శకత్వం, ఇళయరాజా సంగీతం సిని మాకు ప్రాణం పోశాయన్నారు. విశ్వనాథ్ ఆలోచన విధానంతో ఈ చిత్రాన్ని ఒక కళాఖండంగా తీర్చిదిద్దడంలో తన పాత్ర కూడా ఉండటంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు సినిమా ఉన్నంత కాలం ఈ సినిమా ప్రజలకు గుర్తుంటుందన్నారు. వయ సుతో సంబంధం లేకుండా, అందరూ చూడదగిన సినిమాగా స్వాతిముత్యం ఉంటుందన్నారు. దక్షిణ భారత దేశంలో తొలి సారిగా ఆస్కార్‌కు పంపిన ఈ సినిమా ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. విశ్వనాథ్‌తో తరువాత సిరివెన్నెల సినిమాలో పని చేయడం గొప్ప అనుభూతి కలిగిందన్నారు. ఆయన మరణం తెలుగు సినిమా పరిశ్రమకు తీరని లోటని చెప్పారు. విలేకరుల సమావేశంలో వీఎఫ్ఎస్ అధ్యక్షుడు ఆచార్య ఎస్.ఎ.డి పాల్, కార్యదర్శి నరవ ప్రకాశరావు, సహాయ కార్యదర్శి బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వినతి



మంత్రి సీదిరి అప్పలరాజుతో సమావేశమైనసంఘ ప్రతినిధులు

ఎంవీపీకాలనీ: విశాఖలోని మత్స్యకారుల సమస్య లు పరిష్కరిం చాలని తీరప్రాంత వాడబలిజ మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆదివారం శ్రీకాకుళంలోని నివా సంలో రాష్ట్ర మత్స్యకార శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుతో సమావేశమై వినతిపత్రం అందజేశారు. వాడబలిజ కులస్తుల కోసం మత్స్యకార భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా స్థలం ఇప్పించాలని, రాష్ట్రంలో మత్స్యకార శాఖ ద్వారా నిర్వహిస్తున్న వాసవానిపాలెంలోని ఏకైక ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మేరకు ఉపాధ్యాయులను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు. వాడబలిజలకు సైతం నామినేటెడ్ పదవులు దక్కేలా కృషి చేయాలని కోరారు.

ఆయా సమస్యల పరిష్కారానికి మంత్రి సీదిరి హామీ ఇచ్చి నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. త్వరలో విశాఖలో మత్స్యకార సంఘాలతో ప్రత్యేక సమావేశం సైతం నిర్వహి స్తామని పేర్కొన్నట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ అధ్యక్షుడు మూగి శ్రీరామూర్తి, ప్రధాన కార్యదర్శి గండిపిల్ల రామ కృష్ణ, కోశాధికారి పేర్ల భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు జానకీరామ్ తదితరులు ఉన్నారు.

ఎర్త్ మూవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

మధురవాడ: బక్కన్న పాలెం చెరువు సమీపం లో మధురవాడ శ్రీ దుర్గాలమ్మ ఎర్త్ మూవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆది వారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ కార్యకాలాపాలు సమీక్షించుకుని నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు. ఓనర్స్ సంక్షేమమే ధ్యేయంగా సంఘం పనిచేయాలని పెద్దలు సూచించారు. మరింత ఐక్యమత్యంగా ఉండాలని, సమ స్యలు పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై తీర్మాణాలు చేశారు. ఈ సందర్భం గా నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోతిన సత్యనారాయణ(నాయుడు), ఉపాధ్యక్షుడుగా టి. వెంకటరావు, సెక్రటరీగా సీహెచ్ శ్రీనివాసరావు, కోశాధి కారిగా పోతిన బాస్కర్, జాయింట్ సెక్రటరీ జె. సాయి కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులుగా ఎస్. నాగభూషణం, జి.గోవిందరావు, ఇ. వెంకటేష్, రామారావు, వెంకట్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వితరణ

ఆరిలోవ: ఇందిరానగర్ లోని ఆనంద్‌మార్గ్ ఆశ్ర మానికి రాష్ట్ర భూము లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు నిత్యా వసర సరకులు అందజే శారు. అధికారులకు ఆశ్రమ స్వామీజీ సొమ్యానంద అవదూత కృతజ్ఞతలు తెలిపారు.